మోదీకి హ్యాట్రిక్ విజయం ఖాయం

సికింద్రాబాద్ లోక్‌సభ స్థానం బీజేపీ అభ్యర్థి కిషన్‌రెడ్డి


బర్కత్‌పురలోని బీజేపీ నగర కార్యాలయంలో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

నల్లకుంట: సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలో తాను చేపట్టిన అభివృద్ధిని చూసి ఈ ఎన్నికల్లో తనకు ఓటు వేసి గెలిపించాలని కేంద్ర మంత్రి, సికింద్రాబాద్ లోక్‌సభ స్థానం బీజేపీ అభ్యర్థి జి.కిషన్‌రెడ్డి ఓటర్లను కోరారు. నరేంద్రమోదీ మూడోసారి ప్రధాని కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం నల్లకుంట డివిజన్‌లో కిషన్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక మహిళలు ఆయనకు మంగళ హారతులతో స్వాగతం పలికారు. మాతృశ్రీ లేన్‌లోని అపార్ట్‌మెంట్ వాసులు, శంకరమఠం మార్కెట్ రోడ్డులోని సిరి సంపదలు అపార్ట్‌మెంట్ వాసులతో విడివిడిగా సమావేశమై ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం ఎలా అభివృద్ధి పథంలో దూసుకుపోతుందో వివరించారు. అలాగే కేంద్ర మంత్రిగా అంబర్‌పేట నియోజకవర్గంలో తాను చేపట్టిన అభివృద్ధి పనులను వివరించారు. లోక్‌సభ ఎన్నికల్లో తనకు ఓటేసి మరోసారి ఎంపీగా గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్పొరేటర్ అమృత, మాజీ కార్పొరేటర్ వనం రమేష్, ఆయా అపార్ట్‌మెంట్ల అసోసియేషన్ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, ప్రతినిధులు, కాలనీ వాసులు, బీజేపీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బీజేపీతోనే దేశ ప్రగతి...

కాచిగూడ: దశాబ్ద కాలంలో దేశ రూపురేఖలు, స్థితిగతులను మార్చిన ఘనత ప్రధాన మంత్రి నరేంద్రమోదీకే దక్కుతుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం బర్కత్‌పురలోని బీజేపీ నగర కార్యాయలంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడుతూ... 60 ఏళ్లలో దేశంలో జరగని అనేక అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలు బీజేపీ హయాంలో దశాబ్ద కాలంలోనే జరిగిందన్నారు. సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి మరోసారి బీజేపీ జెండా ఎగురవేయాలని ఆయన పిలుపునిచ్చారు. 5వ తేదీ నుంచి రోజూ ఉదయం 8 నుంచి రాత్రి 8 గంటల వరకు బీజేపీ బూత్ అధ్యక్షులు, బూక్ కో ఆర్డినేటర్లు ప్రతి ఒక్కరూ ప్రతి ఇంటికీ వెళ్లి బీజేపీకి ఓటు వేసేలా ప్రజలను చైతన్యవంతులను చేయాలని ఆయన సూచించారు. పార్టీ నేతలు చింతల రాంచంద్రారెడ్డి, డాక్టర్ ఎన్.గౌతంరావు, అమర్‌నాథ్, చంద్రశేఖర్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీజేపీలకు గుణపాఠం తథ్యం

ఎమ్మెల్యే ముఠా గోపాల్


బీఆర్‌ఎస్‌లో చేరిన నేతలతో ఎమ్మెల్యే గోపాల్

ముషీరాబాద్: కాంగ్రెస్, బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలకు విసుగు చెందుతున్న ప్రజలు ఎన్నికల్లో ఈ రెండు పార్టీలకు ఓటు హక్కుతో తగిన గుణపాఠం చెబుతారని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. శుక్రవారం భోలక్‌పూర్ డివిజన్‌లోని ఇందిరానగర్‌లో డివిజన్ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు వై.శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో బీఎస్‌పీకి చెందిన సీనియర్ నాయకులు కె.ఎల్.సత్యనారాయణ, భాస్కర్, వెంకటరమణ, చుక్కా బాలనర్సింహ్మ, నర్సింగ్‌రావు తదితరులు ఎమ్మెల్యే ముఠా గోపాల్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్లమెంట్ ఎన్నికల్లో సికింద్రాబాద్ నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ అభ్యర్థి టి.పద్మారావుగౌడ్ ఘన విజయం సాధించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. బీఆర్‌ఎస్ గ్రేటర్ హైదరాబాద్ యువజన కమిటీ సీనియర్ నాయకుడు ముఠా జైసింహ, సీనియర్ నాయకులు రెబ్బరామారావు, బింగి నవీన్, మైనార్టీ కమిటీ రాష్ట్ర నాయకులు షరీఫ్, రహీం, జునేద్‌బాగ్దాదీ, డివిజన్ నాయకులు శంకర్‌గౌడ్, ఆర్.శ్రీనివాస్, దీన్‌దయాల్‌రెడ్డి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీతోనే దేశానికి బలమైన నాయకత్వం


మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర కార్యదర్శి ప్రకాశ్‌రెడ్డి

అంబర్‌పేట: దేశానికి బలమైన నాయకత్వం బీజేపీతోనే సాధ్యమని ఆపార్టీ రాష్ట్ర కార్యదర్శి ప్రకాశ్‌రెడ్డి తెలిపారు. బీజేపీ అంబర్‌పేట డివిజన్ కార్యకర్తల కార్నర్ మీటింగ్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు నాగభూషణం చారి ఆధ్వర్యంలో గురువారం రాత్రి జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ప్రకాశ్‌రెడ్డి మాట్లాడుతూ... ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలో దేశానికి అవినీతి రహిత పాలన అందించడంతో పాటు దేశ భవిష్యతు కోసం ఎన్నో సాహోసేపేత నిర్ణయాలు తీసుకున్నారన్నారు. మూడవసారి దేశానికి ప్రధానిగా నరేంద్రమోదీని ఎన్నుకుందామని ఆయన పిలుపునిచ్చారు. నాయకులు యాదగిరి, కృష్ణముదిరాజ్, యశ్వంత్, నవీన్‌రెడ్డి, భిక్షపతి, దయాకర్ యాదవ్, వెంకటేష్‌గౌడ్, శ్రీకాంత్, రాంచందర్, అయోధ్య రాములు, మైలారం రాజు, హారతి తదితరులు పాల్గొన్నారు.


కాచిగూడలో ప్రచారం చేస్తున్న రమేష్ యాదవ్

కిషన్‌రెడ్డి గెలుపు ఖాయం

కాచిగూడ: సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకర్గం నుంచి రెండోసారి బీజేపీ అభ్యర్థి, కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని ఆ పార్టీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షుడు కన్నె రమేష్ యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం కాచిగూడ డివిజన్, పోలింగ్ బూత్ నెంబర్ 193లో పార్టీ నేతలు, కార్యకర్తలతో కలిసి ఆయన ఇంటింటికీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కిషన్‌రెడ్డి చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ, కరపత్రాలను పంచుతూ ప్రజలను కిషన్‌రెడ్డి కమలం గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. నేతలు రమేష్, శివ, గోకుల్, సోను తదితరులు పాల్గొన్నారు.

'కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌లకు ఓట్లు అడిగే నైతిక హక్కు లేదు'

కవాడిగూడ: కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీలకు తెలంగాణ ప్రజలను ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె. లక్ష్మణ్ అన్నారు. శుక్రవారం సికింద్రాబాద్ బీజేపీ అభ్యర్థి జి.కిషన్‌రెడ్డికి మద్దతుగా కవాడిగూడ డివిజన్ పరిధిలోని బండ మైసమ్మ నగర్‌లో కార్పొరేటర్ జి.రచనశ్రీతో కలిసి ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని మోసపూరిత హామీలు ఇచ్చి గద్దెను ఎక్కిన కాంగ్రెస్‌కు ఎందుకు ఓట్లు వేయాలని ప్రశ్నించారు. రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి లక్షలాది కోట్ల తెలంగాణ సంపదను దోచుకున్న బీఆర్‌ఎస్ పార్టీకి ఓటు వేసినా ఉపయోగం లేదన్నారు. ధృడమైన భారతదేశం కోసం మోదీ నాయకత్వాన్ని బలపర్చుతూ మరోసారి బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. బీజేపీ రాష్ట్ర నాయకులు జి.వెంకటేష్, ముషీరాబాద్ బీజేపీ కన్వీనర్ రమేష్‌రాం, బీజేపీ ఓబీసీ మోర్చా నగర అధ్యక్షుడు సలంద్రి శ్రీనివాస్ యాదవ్, పరిమళ్‌కుమార్, మాజీ కార్పొరేటర్ టి.రవీందర్, డివిజన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎంసీ మహేందర్‌బాబు, ఎ.ప్రభాకర్ గంగపుత్ర, నగర నాయకులు బి.ఎం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


ప్రచారం చేస్తున్న ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్, కార్పొరేటర్ రచనశ్రీ

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

సీనియర్ సివిల్ జడ్జి అరుణకుమారి


శిబిరంలో పాల్గొన్న సీనియర్ సివిల్ జడ్జి అరుణకుమారి

కాచిగూడ: న్యాయ చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి, మెట్రో పాలిటన్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రెటరీ పి.అరుణకుమారి పిలుపునిచ్చారు. శుక్రవారం ఆర్టీసీ కాచిగూడ డిపోను ఆమె సందర్శించారు. డ్రైవర్స్, కండక్టర్స్, మెకానిక్స్, యూనిఫామ్ వర్కర్స్‌కు, ఉద్యోగులు, అధికారులకు న్యాయ చట్టాలపై ఆమె అవగాహన కల్పించారు. సామాన్యులకు చట్టాలపై అవగాహన పెంచేందుకు వివిధ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. చట్టాలపై అవగాహన లేకోతే జరిగే నష్టాలను ఎవరూ పూడ్చలేరన్నారు. పేదలకు అందించే ఉచిత న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కాచిగూడ పోలీస్ స్టేషన్‌ను సీనియర్ సివిల్ జడ్జి సెక్రటరీ అరుణ కుమారి సందర్శించారు. ఆర్టీసీ కాచిగూడ డిపో మేనేజర్ టి.రఘు, కాచిగూడ ఎస్ఐ హెచ్.నరేష్, డి.అనుష్ కుమార్, రవికాంత్ నాయక్, ప్రదీప్, మజీదుద్దీన్, సత్యనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి బీఆర్‌ఎస్‌ను ఆదరించండి

- బీఆర్‌ఎస్‌తోనే అన్ని వర్గాల అభ్యున్నతి
- అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్


బాగ్ అంబర్‌పేట రెడ్‌బిల్డింగ్ చౌరస్తాలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పొరేటర్ పద్మా వెంకట్‌రెడ్డి

అంబర్‌పేట: బీఆర్‌ఎస్ పార్టీ అన్ని వర్గాల అభ్యున్నతికి చిత్తశుద్ధితో కృషి చేస్తుందని అంబర్‌పేట ఎమ్మెల్యే ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. శుక్రవారం బాగ్ అంబర్‌పేట డివిజన్‌లో స్థానిక కార్పొరేటర్ బి.పద్మావెంకట్‌రెడ్డితో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యేగా తాను చేసిన అభివృద్ధిని చూసి లోక్‌సభ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి సికింద్రాబాద్ బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి పద్మారావు గౌడ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. అంబర్‌పేట ప్రజలు అన్ని వేళాల తనకు అండగా ఉన్నారని ఈ ఎన్నికల్లో సైతం మారోమారు బీఆర్‌ఎస్‌కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే కోరారు. బీఆర్‌ఎస్ నాయకులు బి.వెంకట్‌రెడ్డి, శ్రీరాములు ముదిరాజ్, చందు, గెల్వయ్య తదితరులు పాల్గొన్నారు.

పద్మారావుగౌడ్‌కు భారీ మెజార్టీ ఖాయం

కాచిగూడ: కాచిగూడ డివిజన్‌లో అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ పార్టీ నేతలు, కార్యకర్తలతో కలిసి గురువారం రాత్రి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలేరు మాట్లాడుతూ... ప్రజల మనిషి పద్మారావుగౌడ్ (పజ్జన్న)ను సికింద్రాబాద్ ఎంపీగా భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఆచరణలో సాధ్యం కాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందన్నారు. కాంగ్రెస్, బీజేపీలు ప్రజలకు చేసిందేమీ లేదని ఆయన విమర్శించారు. దళిత బంధు, బీసీ బంధు, మైనార్టీ బంధు తదితర పథకాల ద్వారా ఆయా వర్గాల అభివృద్ధికి మాజీ సీఎం కేసీఆర్ ఎంతో కృషి చేస్తే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి అమలును మరిచిందన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేసిందన్నారు. నేతలు ఎర్ర భీష్మ దేవ్, కె.సందానంద్, బి.ఓంప్రకాష్ యాదవ్, దాత్రిక్ నాగేందర్ బాబ్జీ, బబ్బులు సింగ్, సునిల్ బిడ్లాన్, మహేష్, రాకేష్, ఎస్. శ్రీశైలం, ఎస్.శాంతి, ప్రతిభ తదితరులు పాల్గొన్నారు.

బూత్ స్థాయిలో ప్రత్యేక చొరవ తీసుకోవాలి



అంబర్‌పేట: బూత్ స్థాయిలో బీఆర్‌ఎస్ పార్టీకి భారీగా ఓట్లు పడేలా పార్టీ నేతలు, కార్యకర్తలు ప్రత్యేక చొరవ తీసుకోవాలని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ సూచించారు. శుక్రవారం గోల్నాక డివిజన్‌లో పార్టీ ఎన్నికల ఇంచార్జ్ దాసోజు శ్రవణ్ కుమార్‌తో కలిసి డివిజన్ బూత్ స్థాయి కార్యకర్తలతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. పోలింగ్ బూత్‌ల వారీగా ఓటర్లను గుర్తించి బీఆర్‌ఎస్ పార్టీకి పూర్తి స్థాయిలో ఓట్లు పడేలా కసరత్తు ప్రారంభించాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి ఇబ్బందులు ఉన్న తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. నాయకులు కొమ్ము శ్రీనివాస్, భూపతి లక్ష్మణ్, బిల్డర్ ప్రవీణ్, ఆర్.కె.బాబు, నర్సింగ్‌యాదవ్, లింగంగౌడ్, రాము తదితరులు పాల్గొన్నారు.

సందడిగా జన్మదిన వేడుకలు


కేక్ కట్ చేస్తున్న కార్పొరేటర్ లావణ్య

అంబర్‌పేట: గోల్నాక డివిజన్ కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్ జన్మదిన వేడుకలు సందడిగా జరిగాయి. గురువారం రాత్రి గోల్నాకలోని ఆమె కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థికి మెజార్టీ వచ్చేలా పనిచేయాలి

అంబర్‌పేట: అంబర్‌పేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ ఓట్లు వచ్చేలా పనిచేయాలని ఆ పార్టీ ఖైరతాబాద్ జిల్లా ఇంచార్జ్ రోహిణ్‌రెడ్డి కోరారు. శుక్రవారం చే నంబర్ చౌరస్తాలోని ఓ ఫంక్షన్ హాల్‌లో నియోజకవర్గానికి చెందిన పార్టీ పోలింగ్ బూత్‌స్థాయి కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై పార్టీ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. పార్టీ నియోజకవర్గ కో ఆర్డినేటర్లు ప్రతాప్‌రెడ్డి, అప్సర్, యువుసూఫ్, నాగభూషణం, సీనియర్ నాయకులు ఆర్.లక్ష్మణ్ యాదవ్, మోతే రోహిత్, శంభుల శ్రీకాంత్ గౌడ్, గరిగంటి రమేశ్, గరిగంటి శ్రీదేవి, దిడ్డి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

అనాథలకు చేయూత ఇవ్వాలి

చిక్కడపల్లి: అనాథలు, అభాగ్యులకు చేయూత నందించవలసిన అవసరం ఎంతైనా ఉందని చిక్కడపల్లి ఇన్‌స్పెక్టర్ ఏరుకొండ సీతయ్య అన్నారు. తన పుట్టినరోజు వేడుకలను శుక్రవారం నల్లకుంటలోని అనాథాశ్రమంలో నిర్వహించుకున్నారు. అనాథలకు వారికి భోజనల తో పాటు వారికి అవసరమైన వాచి గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇన్‌స్పెక్టర్ సీతయ్య మాట్లాడుతూ... వీరి మధ్యలో పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవడం తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని అన్నారు.

వేతన సవరణలో నాలుగో తరగతి ఉద్యోగులకు న్యాయం చేయాలి



హిమాయత్‌నగర్: వేతన సవరణలో నాలుగో తరగతి ఉద్యోగులకు న్యాయం చేయాలని తెలంగాణ నాలుగో తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం ప్రతినిధులు రాష్ట్ర వేతన సవరణ సంఘానికి విజ్ఞప్తి చేశారు. పెరిగిన ధరలు, జీవన వ్యయం దృష్టిలో పెట్టుకుని నాలుగో తరగతి ఉద్యోగులకు కనీస వేతనం రూ. 35 వేలు ఉండేలా చూడాలని, 51 శాతం ఫిట్ మెంట్ ప్రకటించాలని విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం జ్ఞానేశ్వర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండూరు గంగాధర్ ప్రతినిధి బృందం శుక్రవారం రాష్ట్ర వేతన సవరణ సంఘం చైర్మన్ ఎన్.శివశంకర్‌ను కలిసి నాలుగో తరగతి ఉద్యోగుల ప్రతిపాదనలు అందచేశారు. అటవీ, సహకార, పంచాయతీరాజ్, నీటి పారుదల, జూపార్క్‌లలో పని చేసే నాలుగో తరగతి ఉద్యోగులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఈ సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని వివరించారు. పీఆర్సీ కమిటీ చైర్మన్ శివశంకర్ సానుకూలంగా స్పందించారని తెలిపారు. నేతలు ఖాదర్ బిన్ హుస్సేన్, పి.రాజేందర్, కృష్ణవేణి, భరత్ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగేతర నియంతృత్వాన్ని ఓడించాలి


పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: రాజ్యాంగేతర నియంతృత్వాన్ని ఓడించాల్సిన అవసరం ఉందని పలువురు వక్తలు పేర్కొన్నారు. తెలంగాణ రాజ్యాంగ హక్కుల పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో రూపొందించిన నయవంచన 10 సంవత్సరాల నిరంకుశ పాలన, 10 దారుణ మోసాలు అనే పుస్తకం ఆవిష్కరణ కార్యక్రమాన్ని శుక్రవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ రాజకీయ విశ్లేషకులు తెలకపల్లి రవి పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఎస్‌వీకే ట్రస్ట్ ప్రతినిధి వినయ్‌కుమార్, తెలంగాణ సాహితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఆనందాచారి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌కే మైనార్టీల మద్దతు


గుల్షన్‌నగర్ మసీదు ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నేత ముఠా జైసింహ

ముషీరాబాద్: సెక్యులర్ పార్టీ అయిన బీఆర్‌ఎస్‌కు మైనార్టీలు సంపూర్ణ మద్దతు ఇస్తూ సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బీఆర్‌ఎస్ అభ్యర్థి టి.పద్మారావుగౌడ్‌కు అండగా నిలుస్తున్నారని బీఆర్‌ఎస్ గ్రేటర్ యువజన కమిటీ సీనియర్ నాయకుడు ముఠా జైసింహ అన్నారు. శుక్రవారం పద్మారావుగౌడ్‌కు మద్దతుగా భోలక్‌పూర్‌లోని గుల్షన్‌నగర్, బడీ మసీద్, బిలాల్ మసీద్‌లలో ప్రార్థనలు ముగించుకొని బయటకు వస్తున్న ముస్లింలను కలిసి కరపత్రాలు పంచుతూ బీఆర్‌ఎస్ అభ్యర్థి పద్మారావుగౌడ్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో భోలక్‌పూర్ డివిజన్ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు వై.శ్రీనివాస్‌రావు, ఉపాధ్యక్షులు శంకర్‌గౌడ్, డివిజన్ మాజీ అధ్యక్షుడు మహ్మద్ ఆలీ, డివిజన్ ఎన్నికల ఇన్‌చార్జి సయ్యద్ అస్లాం, నాయకులు షరీఫ్, చాంద్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని నరేంద్రమోదీతోనే దేశ ప్రగతి


మాట్లాడుతున్న పూసరాజు

ముషీరాబాద్: ప్రధాని నరేంద్రమోదీతోనే దేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని మూడవసారి అన్ని వర్గాల ప్రజల అండదండలతో ప్రధాని కావడండ ఖాయమని బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు పూసరాజు అన్నారు. శుక్రవారం భోలక్‌పూర్ డివిజన్‌లోని రంగానగర్‌లో బీజేపీ కార్నర్ మీటింగ్ జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ... సికింద్రాబాద్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి కిషన్‌రెడ్డి కేంద్ర మంత్రిగా బాధ్యతలు నిర్వహించి కోట్లాది రూపాయలు ముషీరాబాద్‌లో అభివృద్ధి పనులకు విడుదల చేశారన్నారు. కిషన్‌రెడ్డి గెలుపు ఖాయమని తెలిసి కాంగ్రెస్, బీఆర్‌ఎస్ నాయకులు బీజేపీ నేతలపై తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారని ధ్వజమెత్తారు. ప్రజలు వాస్తవాలను గుర్తిస్తూ బీజేపీకి అండగా నిలుస్తున్నారన్నారు. బీజేపీ ముషీరాబాద్ నియోజకవర్గం మీడియా సెల్ ఇన్‌చార్జీ బిజ్జి కనకేష్‌కుమార్, డివిజన్ బీజేపీ అధ్యక్షుడు రవికుమార్, దళిత మోర్చా రాష్ట్ర నాయకుడు నందగిరి నర్సింహ్మ, అధికార ప్రతినిధి చంద్రమోహన్, మహంకాళీ జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణ, నాయకులు నిత్యానంద్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు


కరపత్రాలను ఆవిష్కరిస్తున్న వికలాంగుల జేఏసీ ప్రతినిధులు

హిమాయత్‌నగర్: లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ వికలాంగుల సంఘాల జేఏసీ సంపూర్ణ మద్దతు ఉంటుందని జేఏసీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ నారా నాగేశ్వర్ రావు ప్రకటించారు. శుక్రవారం బషీర్‌బాగ్‌లోని దేశోద్ధారక భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం వికలాంగుల సంక్షేమం, అభివృద్ధి, ఆత్మగౌరవం, సాధికారత కోసం జాతీయ మేనిఫెస్టోలో వికలాంగుల భద్రతకు అనేక పథకాలను రూపొందించి వారి సాధికారతకు అన్ని రకాలుగా తోడ్పాటు అందిస్తామని హామీ ఇచ్చిందన్నారు. ఇందుకు సంబంధించిన కరపత్రానలు ఆవిష్కరించారు. ఫ్రెండ్లీ ఎన్విరాన్మెంట్ ఫర్ ది డిసేబుల్డ్ చైర్మన్ ఎం.గంగారం, అఖిల భారత దివ్యాంగుల ఐక్యవేదిక అధ్యక్షుడు పల్లెబోయిన సుధాకర్ వర్మ, దివ్యాంగుల మహిళా సాధికారత సంఘం అధ్యక్షురాలు కె.రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

చీరల పంపిణీ

ముషీరాబాద్: కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని ముషీరాబాద్, భోలక్‌పూర్‌లో వివిధ పార్టీ నేతలు, కార్మిక సంఘాలు మేడే జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహిళా కార్మికులకు చీరలను పంపిణీ చేశారు. భోలక్‌పూర్ డివిజన్ గాంధీనగర్‌లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు శ్రీశైలంయాదవ్, కరాటే మాస్టర్ శ్రీకాంత్‌ల సంయుక్త ఆధ్వర్యంలో జీహెచ్‌ఎంసీ కార్మికులకు చీరలను పంపిణీ చేశారు. నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంగపాక వెంకట్, భోలక్‌పూర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివ, ఏఅండ్‌బీ బ్లాక్ అధ్యక్షులు ఎజాజ్ హుస్సేన్, బబ్లూ పాల్గొన్నారు.

వాణిజ్య రంగంలో అవకాశాలను అందిపుచ్చుకోవాలి

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: ప్రస్తుతం దేశంలో వాణిజ్య రంగంలో ఎన్నో అవకాశాలు వస్తున్నాయని వాటిని అందిపుచ్చుకోవాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందని ఓయూ కామర్స్ విభాగం అధిపతి డాక్టర్ ఇంద్రకంటి శేఖర్ అన్నారు. శుక్రవారం బాగ్‌లింగంపల్లిలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కళాశాల కామర్స్ విభాగం ఆధ్వర్యంలో ఇంటి ఆస్తి నుంచి జీతం, ఆధాయం అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ... ఆధాయ పన్ను, ఆధాయాలను ఎలా సంపాదించుకోవాలి అనే అంశంపై అనేక సందేహాలు నివృత్తి చేశారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రిషికాంత్, ప్రిన్సిపాల్ మట్టా శేఖర్, అన్నపూర్ణ, వైస్ ప్రిన్సిపాల్ కుమారస్వామి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన రజక సంఘం నేతలు

కాచిగూడ: పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పట్ల ఆకర్షితులై రజక సంఘం నేతలు శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. నారాయణగూడ, శివాజీనగర్ ధోబీఘాట్ రజక సంఘం అధ్యక్షుడు రాజేష్ లాల్ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన సంఘం సభ్యులకు జీహెచ్‌ఎంసీ మాజీ ఫ్లోర్‌లీడర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత దిడ్డి రాంబాబు పార్టీ కండువాలను కప్పి కాంగ్రెస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. నేతలు రాజేష్ లాల్, గణేష్ సింగ్, ప్రదీప్, నర్సింగ్‌రావు, రాజులాల్ పాల్గొన్నారు.

సామాజిక సేవలను విస్తృతం చేయాలి


అల్పాహారం పంపిణీ చేస్తున్న విబ్బు అగర్వాల్

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: పేద, మధ్య తరగతి, నిరుద్యోగ యువతను దృష్టిలో ఉంచుకోని స్వచ్ఛంద సంస్థలు సామాజిక సేవా కార్యక్రమాలను విస్తృతం చేయాలని ప్రముఖ చార్టెడ్ అకౌంటింట్ కలకత్త విబ్బు అగర్వాల్ అన్నారు. శుక్రవారం చిక్కడపల్లిలోని వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద కందూరి కృష్ణ ఫౌండేషన్ సేత్ మాణిక్‌లాల్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో పేదలకు అల్పాహారం, పండ్లను పంపిణీ చేశారు. చైర్మన్ కందూరి కృష్ణ, ప్రముఖ వ్యాపారవేత్త ప్రమోద్ అగర్వాల్, హైకోర్టు అడ్వొకేట్స్ హెచ్.గోవింద్‌రావు, కె.కౌశిక్, జ్వాలా వరాలి పాల్గొన్నారు.

ఎన్నికల్లో బీజేపీని ఓడించాలి: ఏఐవైఎఫ్

హిమాయత్‌నగర్: స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొనకుండా, దేశ ప్రజల మధ్య వైషమ్యాలను సృష్టిస్తున్న బీజేపీని పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో ఓడించాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధర్మేంద్ర పిలుపునిచ్చారు. ఏఐవైఎఫ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హిమాయత్‌నగర్‌లోని సత్యనారాయణరెడ్డి భవన్ వద్ద ఏర్పాటు చేసిన యువజన సంఘ జెండాను శుక్రవారం ఏఐవైఎఫ్ ప్రతినిధులతో కలిసి ధర్మేంద్ర ఎగురవేశారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీమాన్, ఆర్.బాలకృష్ణ, మాజీద్, గ్యారా నరేష్, చైతన్య యాదవ్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అతుల్ కుమార్ అంజన్‌కు నివాళి...

సీపీఐ జాతీయ కార్యదర్శి అతుల్ కుమార్ అంజన్ మరణం వామపక్షాలకు తీరని లోటు అని ధర్మేంద్ర విచారం వ్యక్తం చేశారు. ఫైర్ బ్రాండ్ విద్యార్థి నాయకుల్లో అతుల్ ఒకరని, ఏఐఎస్‌ఎఫ్ విద్యార్థి సంఘంలో జాతీయ అధ్యక్షుడిగా పనిచేశారని గుర్తు చేశారు. స్వామినాథన్ కమిషన్ సభ్యుడు కామ్రేడ్ అతుల్ కుమార్ అంజన్ ఏకై క రైతు నాయకుడని, స్వామినాథన్ కమిషన్ నివేదికను రూపొందించడంలో ఆయన పాత్ర ఆధునిక భారతీయ వ్యవసాయ చరిత్రలో ఒక సువర్ణాధ్యాయమన్నారు.

దళితులకు బీజేపీతోనే న్యాయం

ముషీరాబాద్: దళితులకు బీజేపీతోనే న్యాయం జరుగుతుందని, మాదిగల చిరకాల ఆకాంక్ష ఎస్సీ వర్గీకరణ బీజేపీనే చేస్తుందని ఎమ్మార్పీఎస్ ముషీరాబాద్ నియోజకవర్గం ఇన్‌చార్జీ గజ్జల రాజశేఖర్ అన్నారు. శుక్రవారం భోలక్‌పూర్‌లోని ఇందిరానగర్‌లో సికింద్రాబాద్ బీజేపీ అభ్యర్థి కిషన్‌రెడ్డికి మద్దతుగా ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంచుతూ కమలం గుర్తుకు ఓట్లు వేయాలని కోరారు. ఆయనకు మాదిగలంతా ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. భోలక్‌పూర్ డివిజన్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు దశరథ్, నాయకులు మహేష్, శంకర్, నర్సింహరాజు, పి.రాజు, నాగరాజు, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రత్న పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: ఆల్ ది బెస్ట్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ రంగాల్లోని ప్రముఖులకు తెలంగాణ రత్న పురస్కారాలను ప్రదానం చేయనున్నట్లు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు లయన్ డాక్టర్ ఇ.ఎస్.ఎస్.నారాయణ మాస్టర్ తెలిపారు. రచయితలు, కవులు, కళాకారులు, ఉపాధ్యాయులు, వైద్యులు, ఆధ్యాత్మిక, యోగా, సంగీత, నృత్య, రంగస్థల, క్రీడలు, నాటక, సినీ రంగాల్లో సేవలు అందిస్తున్న ప్రముఖుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. వారు చేసిన సేవలతోపాటు సర్టిఫికెట్లు, ఫొటోలు, పత్రికల క్లిపింగ్ జిరాక్స్ ప్రతులతోపాటు ఈ నెల 15వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 96523 47207లలో సంప్రదించవచ్చు.

మున్నూరుకాపు అభ్యర్థులను గెలిపించుకుంటాం

కాచిగూడ: లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ నియోజకవర్గాల్లో పార్టీలకతీతంగా పోటీ చేస్తున్న మున్నూరు కాపు అభ్యర్థులందరినీ గెలిపించుకుంటామని తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు మహాసభ అధ్యక్షుడు పిల్లి శ్రీనివాస్ రావు అన్నారు. మున్నూరుకాపు అభ్యర్థులకు మద్దతుగా మహాసభ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తామని ఆయన ప్రకటించారు. శుక్రవారం కాచిగూడలోని మహాసభ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... మున్నూరుకాపులైన సికింద్రాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్, కరీంనగర్ బీజేపీ అభ్యర్థి బండి సంజయ్, జహీరదాబాద్ బీఆర్‌ఎస్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్, నిజామాబాద్ బీజేపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్, బీఆర్‌ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్, మల్కాజ్‌గిరి స్వతంత్ర్య అభ్యర్థి గంటే సాయన్న, ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్న (నవీన్)ల విజయానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.

కాంగ్రెస్ పార్టీకి ఆప్ మద్దతు

హిమాయత్‌నగర్: రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, లౌకికవాదం రక్షణకై 'ఇండియా' కూటమి భాగస్వామి కాంగ్రెస్ పార్టీకి ఆమ్ ఆద్మీ పార్టీ పూర్తి మద్దతు ప్రకటిస్తున్నట్లు ఆప్ రాష్ట్ర కన్వీనర్ దిడ్డి సుధాకర్ అన్నారు. లిబర్టీలోని ఆప్ రాష్ట్ర కార్యాలయంలో శుక్రవారం జరిగిన రాష్ట్ర కోర్ కమిటీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. ఆప్ కోర్ కమిటీ సభ్యులు బుర్ర రాము గౌడ్, డాక్టర్ సాల్మన్ రాజ్, డాక్టర్ అన్సారీ పాల్గొన్నారు.